## తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**గెస్టెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వేంకట పుల్లయ్య**



**భద్రాద్రి కొత్తగూడెం /ఖమ్మం /ఫిబ్రవరి 26/(పీపుల్స్ న్యూస్ )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు సంఘం నేత వెంకట పుల్లయ్య క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం సంఘ నాయకులు శాలువ తో సన్మానించారు కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బుయ్యన వీరబాబు, జిల్లా కార్యదర్శి వరద సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల హక్కులు, భద్రత మరియు అభివృద్ధి కోసం సంఘం ముందుండి పోరాటం చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేలా, భద్రతపై అవగాహన కల్పించేలా విజయవంతంగా నిర్వహించబడింది.

## హైకోర్టు న్యాయమూర్తి కూతురు వివాహంలో తెలుగు సినీ నిర్మాత గొట్టిముక్కల పాండురంగ రావు.



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ మున్నూరి కుమార్తెల వివాహం హైదారాబాద్ నార్సింగ్ అడ్రస్ కన్వెన్షన్ లో వివాహ వేడుక ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సినీ నిర్మాత, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల పాండురంగ రావు వేడుకలకు హాజరై నవ వధూవరులను ఆశీర్వదించి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు

## నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్యపై అధికారుల నిర్లక్ష్యం : ఆకుల సతీష్.









**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (పీపుల్స్ న్యూస్) :** నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్యపై అధికారుల నిర్లక్ష్యం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఒకవైపు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కమిషనర్ సృజన చెత్త నిర్వహణలో కఠిన చర్యలు తీసుకుంటుండగా, మరోవైపు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో మాత్రం చెత్త సమస్య రోజురోజుకు విషమిస్తోంది అని ఆయన విమర్శించారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రతి ఇంటి నుంచి సేకరించే చెత్తను డంపింగ్ యార్డ్ (డంపింగ్ సాటిలైట్ సెంటర్) నుంచి జవహర్ నగర్‌కు తరలించేందుకు ప్రతి సంవత్సరం టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌ను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గత కాంట్రాక్టర్ అయిన శివశక్తి ట్రేడర్స్ కాంట్రాక్ట్ ముగిసి 15 రోజులు కావొచ్చినా, కొత్త కాంట్రాక్టర్ ఎంపిక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని ఆయన ఆక్షేపించారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ప్రతి రోజు సుమారు 150 టన్నుల చెత్త సేకరణ జరుగుతుండగా, ఇప్పటివరకు సుమారు 2000 టన్నుల చెత్త డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిందని తెలిపారు. చెత్త తరలింపులో స్పష్టత లేకపోవడంతో చెత్త ఆటోలు రోడ్లపైనే చెత్త వేయాల్సిన పరిస్థితి ఏర్పడి, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. విజిలెన్స్ విచారణలో ఉన్న పాత కాంట్రాక్టర్‌కు చెల్లింపులు చేయవద్దని సూచనలు ఉన్నప్పటికీ, చెల్లింపులు జరిపిన డిప్యూటీ కమిషనర్, గత 15 రోజులుగా చెత్త సమస్యపై చొరవ చూపకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. గత రెండు రోజులుగా 10 నుంచి 15 టిప్పర్లతో నామమాత్రంగా చెత్త తరలింపు చేపట్టినా, రోజువారీగా వచ్చే చెత్త నిర్వహణకు అది సరిపోదని తెలిపారు. తక్షణమే రోజుకు కనీసం 200 టన్నుల చెత్త తరలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. డంపింగ్ యార్డ్‌లో హిటాచిల సహాయంతో చెత్తను ఒకవైపు తరలించి, రోజువారీగా వచ్చే ఆటోలు లోపలికి వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమస్య తీవ్రరూపం దాల్చడానికి కారణమైన డిప్యూటీ కమిషనర్‌పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే జగద్గిరిగుట్టలో లాగా చెత్తని ట్రాన్స్పోర్టేషన్ చేయడానికి కంప్రెస్సింగ్ కంటైనర్ సిలిండర్స్ ఏర్పాటు చేసి వాటి ద్వారా తరలించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఈ సమస్యను అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ వారంలోనే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కలిసి సమస్యలు మరియు పరిష్కార మార్గాలపై పూర్తిస్థాయి లో అవుతుంది వినతిపత్రం ఇవ్వడానికి గురువారం జగద్గిరిగుట్ట జీహెచ్ఎంసీ డంపింగ్ సాటిలైట్ ట్రాన్స్పోర్టేషన్ సెంటర్ని సందర్శించడం కాకుండా అన్ని విషయాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్రావు, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు" .... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం/ ఫిబ్రవరి26/(పీపుల్స్ న్యూస్ ):**రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు" అవుతారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. స్థానిక టిఎన్జిఓ ఫంక్షన్ హాల్ లో గురువారం అంతర్జాతీయ సంస్థ వి లవ్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, రక్తదాన శిబిరాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను రక్షించే మహత్తర సేవలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. రక్త దానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు" అని కొనియాడారు. వేసవి కాలంలో సాధారణంగా రక్తదానం చేసే వారి సంఖ్య తగ్గుతుందని, అలాంటి సమయంలో కూడా సేవా సంస్థ ముందుకు వచ్చి శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. దేశంలో జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ రక్తదానం చేయడానికి



ముందుకు వచ్చే వారు తక్కువ మంది మాత్రమేనని తెలిపారు. సంవత్సరానికి కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గే అవకాశం ఉందని, ఆరోగ్యపరంగా కూడా రక్తదానం లాభదాయకమని వివరించారు. ఒక యూనిట్ రక్తాన్ని ప్లాస్మా, ప్లేట్లెట్స్, రక్తంగా విభజించి ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో 200 మంది పాల్గొనగా 122 మంది రక్తదానం చేశారు. పెద్ద సంఖ్యలో స్వచ్ఛంద సేవకులు పాల్గొని మానవతా సేవకు తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు నాయక్, హెచ్ఓడి సందీప్, సంబంధిత అధికారులు, సేవా సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న కబ్జారాయుళ్లు.. కళ్ళు మూసుకున్న అధికారులు








## అధికారులకు లంచాలు.. కబ్జారాళ్లకు ఎకరాలు.!

**జిన్నారం : ఫిబ్రవరి 26 (పీపుల్స్ న్యూస్):**బొల్లారం సర్వే నెంబర్ 242, 243లోని ప్రభుత్వ స్థలం పై కొందరు కబ్జారాయుళ్ల కళ్ళు పడ్డాయి. దీంతో రాత్రికి రాత్రే ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేసి అడ్డగోలుగా విక్రయిస్తున్న ఘటన వెలుగులోకి వస్తుంది. కొందరు కబ్జారాయుళ్ళు నిర్మించిన అక్రమ గదులను అధికారులు తొలగించినప్పటికీ, తిరిగి వాటిని వాటిని పొందేందుకు సర్వశక్తులు ఒడ్డు తున్నారు. శాఖల మధ్యన సమన్వయం లేకపోవడంతో ఆ ల్యాండ్ ఒక్కోసారి జిహెచ్ఎంసి, మరోసారి రెవెన్యూ డిపార్ట్మెంట్లుగా ఆ శాఖల వారే తీర్మానం చేసుకుంటున్నారు. ఇక్కడ ఉన్న ఈ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయాలని స్థానిక బస్తీ వాసులు కోరుతున్నారు.

**రెవెన్యూ అధికారులు వర్సెస్ కబ్జారాయుళ్లు.**

బొల్లారం ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన విలువైన భూమిపై కబ్జారాయుళ్ల కన్నుపడిన ఘటన వెలుగులోకి వచ్చింది. సర్వే నంబర్లు 242, 243లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు చేపట్టి, అనంతరం వాటిని ప్లాట్లుగా చూపిస్తూ అడ్డగోలుగా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, కొంతకాలంగా ఖాళీగా ఉన్న ఈ భూమిపై అకస్మాత్తు గదులను నిర్మించి, ఆ స్థలాన్ని చిన్న చిన్న ముక్కలుగా విభజించి విక్రయ ప్రక్రియ ప్రారంభించారు. అసలు భూమి ప్రభుత్వానికి చెందిందని తెలిసినా, నకిలీ పత్రాలు సృష్టించి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.



ప్రస్తుతం ఆ ప్రాంతంలో గజానికి భారీ ధరలు పలుకుతుండటంతో, కోట్ల రూపాయల విలువైన ఈ భూమిపై భూ మాఫియా పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు, స్థానిక తహసీల్దార్ కార్యాలయం వెంటనే స్పందించి భూమి యాజమాన్యాన్ని స్పష్టంగా ప్రకటించి, అక్రమ నిర్మాణాలను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున మోసాలకు, న్యాయపరమైన వివాదాలకు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల నిర్లక్ష్యం పై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


## వాహన యాజమానులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలి

**బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి**

**శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా బాలానగర్ పోలీసుల స్పెషల్ డ్రైవ్.**









**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 26 (పీపుల్స్ న్యూస్) :** వాహన యాజమానులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ లక్ష్యంగా సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గురువారం రాత్రి, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో గురుమూర్తి నగర్ ఎర్ర గోడలు ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో ఏకంగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పోలీసులు ప్రధానంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లను విస్తృతంగా తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై జరిమానాలు విధించడంతో పాటు కొన్ని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ తరహా తనిఖీలు చేపట్టినట్టు స్పష్టం చేశారు. వాహనదారులు విధిగా సహకరించాలని సూచించారు., నిబంధనల మేరకు నంబర్ ప్లేటు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# గురువారం నుంచి రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ



**దిల్లీ : ఫిబ్రవరి 26** 10 రాష్ట్రాల్లో జరగనున్న 37 రాజ్యసభ ఎన్నికలకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరిం చనున్నారు. మార్చి 5 వరకు నామినేషన్లు స్వీకరించి 6న పరిశీలించనున్నారు. మరోవైపు తెలంగాణలో ఏప్రిల్ 9న బిఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీల పదవీకాలం ముగియనుంది. దీంతో ఈ రెండు స్థానాల భర్తీకి ఈసీ నేడు నోటిఫికేషన్ విడుదల చేయనుంది. శాసనసభలో సంఖ్యాబలం దృష్ట్యా ఈ స్థానాలు కాంగ్రెస్ కే దక్కే అవకాశం కనిపిస్తోంది.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్ ల బదిలీ


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

IAS – Transfers and Postings – Orders - Issued.

GENERAL ADMINISTRATION (SPL-A) DEPARTMENT

G.O.Rt.No.290 Dated:25.02.2026.

*****

ORDER:

The following transfers and postings of IAS Officers and FAC arrangements are ordered, in the exigency of administration:-

1. Sri Sanjay Kumar, IAS(1995), Spl. Chief Secretary to Government, Industries & Commerce and ITE&C Department is transferred and posted as Spl. Chief Secretary to Government, PR & RD, RWS & RSAD Department vice Sri N.Sridhar, IAS(1997) transferred.
2. Sri Sabyasachi Ghosh, IAS(1994), Spl. Chief Secretary to Government, Implementation of Flagship Welfare & Developmental Schemes Unit is re-designated as Spl. Chief Secretary to Government, Implementation of Flagship Welfare & Developmental Schemes Unit and Corporate Social Responsibility (CSR).
3. Sri M.Dana Kishore, IAS(1996), Spl. Chief Secretary to Government, LET&F Department is placed in FAC of the post of Spl. Chief Secretary to Government (Disaster Management), Revenue Department vice Sri Arvind Kumar, IAS(1991) transferred.
4. On transfer, Sri N.Sridhar, IAS(1997), is posted as Prl. Secretary to Government, ITE&C Department and Industries & Commerce Department vice Sri Sanjay Kumar, IAS(1995) transferred.

   Sri N.Sridhar, IAS(1997) shall continue to hold the FAC post of Prl. Secretary to Government (Mines & Geology).
5. Sri Rahul Bojja, IAS(2000), Prl. Secretary to Government, I&CAD Department is transferred and posted as Prl. Secretary to Government (Political), General Administration Department duly relieving Sri E.Sridhar, IAS(2004) from FAC of the said post.

   Sri Rahul Bojja, IAS(2000) is also placed in FAC of the post of Prl. Secretary to Government, BC Welfare Department vice Sri E.Sridhar, IAS(2004) transferred.
6. On transfer, Sri E.Sridhar, IAS(2004) is posted as Secretary to Government, Irrigation and CAD Department vice Sri Rahul Bojja, IAS(2000) transferred.
7. Dr. Gaurav Uppal, IAS(2005), Secretary to Government, Coordination (GoI Projects & CSS) in Telangana Bhavan, New Delhi is transferred and posted as Secretary to Government, Finance & Planning Department & EO DG, TGRAC duly relieving Sri Sandeep Kumar Sultania, IAS(1998) from FAC of the post of Prl. Secretary, Planning & EO DG, TGRAC.

   Dr. Gaurav Uppal, IAS(2005) is also placed in FAC of the post of Managing Director, Telangana Medical Services & Infrastructure Development Corporation (TGMSIDC) vice Sri G.Phaneendra Reddy, IAS(2018) transferred.
8. Ms. B.Vijiendra, IAS(2006), Collector & District Magistrate, Mahabubnagar is transferred and posted as Secretary, Telangana Social Welfare Residential Educational Institutions Society (TGSWREIS) and Commissioner, Scheduled Castes Development(SCD) duly relieving Sri Krishna Aditya.S, IAS(2014) and Sri Sabyasachi Ghosh, IAS(1994) from FAC of the said posts.

**హైదరాబాద్: ఫిబ్రవరి 26,** :తెలంగాణలో భారీగా ఐఏఎస్ లు బదిలీ అయ్యారు. 45 మంది అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సంజయ్ కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా దాన కిశోర్, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీగా రాహుల్ బొజ్జా బాధ్యతలు చేపట్టనున్నారు.


# రెండేళ్లలో 93,000 మంది మహిళల మిస్సింగ్.. మహారాష్ట్రలో పెరుగుతున్న ఘటనలు




**మహారాష్ట్ర : ఫిబ్రవరి 26,** మహారాష్ట్రలో మహిళల మిస్సింగ్ కేసులు ఆందోళన కరంగా పెరుగుతు న్నాయి. గడిచిన రెండేళ్లలో రాష్ట్రంలో 93,000 మంది మహిళలు (18 ఏళ్లు దాటిన వారు) కనిపించకుండా పోయారని ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు దేవేంద్ర ఫడ్నవీస్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం తాజా నివేదికను అసెంబ్లీలో మంగళవారం వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం ప్రతి రోజూ సగటున 129 మంది మహిళలు కనిపించకుండా పోతున్నారు. వీరిలో 72 శాతం మంది మహిళల్ని తర్వాత గుర్తిస్తున్నారు

# తెలంగాణలో పెరగనున్న వాహనాల ధరలు

**హైదరాబాద్ : ఫిబ్రవరి 26,** మార్చి 1వ తేది నుండి కొత్త వాహనాలపై రహదారి భద్రత పన్ను పేరిట రూ.2,000 నుండి రూ.10,000 వరకు వసూలు చేసేందుకు రవాణా శాఖ ఉత్తర్వులు తెలంగాణ లో మార్చి 1వ తేదీ నుండి కొనుగోలు చేసే వాహనాలపై భద్రత పన్ను(రోడ్ సేఫ్టీ సెస్) వసూలు చేసే నిబంధన అమలు చేయనున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పన్నుతో ఏడాదికి రూ.270 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా కార్లు, ప్రయాణికులను తీసుకెళ్లే ఆటోలు, ఇతర నాన్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలపై రూ.2,000 నుండి రూ.10,000 చెల్లించాలని, రిజిస్ట్రేషన్ సమయంలోనే ఈ పన్ను చెల్లించాల్సి ఉంటుంద ని ఉత్తర్వులు జారీ చేసిన రవాణా శాఖ


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

TR&B Department – Act.No.8 of 2026 (the Telangana Motor Vehicles Taxation (Amendment) Act, 2026) - Date of commencement of the Act - Notification – Orders - Issued.

TRANSPORT, ROADS & BUILDINGS (Tr.I) DEPARTMENT

G.O.Ms.No. 10 Dated: 25-02-2026

Read the following:-

1) From the Transport Commissioner, Hyderabad letter No.11831/ R/2012, dated 14.02.2024
2) From the Transport Commissioner, Hyderabad letter No.2494/ S/2012, dated 04.11.2024, 07.11.2024 & 23.08.2025
3) Act.No.8 of 2026(the Telangana Motor Vehicles Taxation(Amendment) Act,2026).

***

ORDER:

The following Notification shall be published in the Extra-ordinary issue of the Telangana State Gazette, dated 01.03.2026.

NOTIFICATION

In exercise of the powers conferred by sections 3 and 17 of the Telangana Motor Vehicles Taxation Act, 1963 (Act No.5 of 1963), the State Government hereby appoints the 1st day of March, 2026, as the date on which the provisions of Act.No.8 of 2026 (the Telangana Motor Vehicles Taxation (Amendment) Act, 2026) shall come into force.

(BY ORDER AND IN NAME OF THE GOVERNOR OF TELANGANA)

VIKAS RAJ
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of Printing, Stationery and Stores Purchase (Publication Wing) Telangana, Hyderabad for publication of the Notification (He is requested to supply 50 copies of the notification to this Department and 300 copies to Transport Commissioner, Telangana, Hyderabad).
The Transport Commissioner, Telangana State, Hyderabad.
Copy to:
The Accountant General, Telangana State, Hyderabad.
The Finance(EBS.X) Department.
The Law ( C ) Department.
The PS to Principal Secretary to Hon'ble CM.
The OSD to Hon'ble M(Transport & BCW)
The P.S.to Special Chief Secretary to Government, TR&B Department.
Sf/Sc.

//FORWARDED:: BY ORDER//

SECTION OFFICER

# కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పలువురి అధికారులకు ఆహ్వాన శుభపత్రిక అందజేత

### -ఆహ్వానించిన కోనాపురం, కాల్ నాయక్ తండ గ్రామాల సర్పంచులు, కార్య నిర్వహకులు, గ్రామ పెద్దలు...





**చెన్నారావుపేట: 26 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలంలోని కోనా పురం గ్రామం లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నిర్వహించే 12 వార్షిక కళ్యాణ మహోత్సవ జాతర సందర్భంగా చెన్నా రావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, ఎమ్మార్వో మహమ్మద్ ఆబిద్ అలీ, అలాగే పలువురి అధికారు లకు గురువారం కోనాపురం, కాల్ నాయక్ తండ గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. మండలంలో ఎంతో ప్రాచుర్యం పొందిన ఆలయంలో నిర్వహించే జాతర ఉత్సవాలను తెలియజేసి, శాఖ పరమైన ఏర్పాట్లను చేయాలని కోరారు.

# మంత్రి నారా లోకేశ్ దాతృత్వంతో పునర్వికకు పునర్జన్మ

### ఎమోషనల్ అవుతున్న నెటిజన్లు

**ఆంధ్రప్రదేశ్ : ఫిబ్రవరి 26,** :సేవ్ పునర్విక పేరుతో సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు చేపట్టిన ఫండ్ రైజింగ్ సూపర్ సక్సెస్ అయింది. పునర్వికకు పునర్జన్మనిచ్చేందుకు ట్రావెల్ విత్ జగదీష్, రుద్రరాజు శివ, మరికొందరు ఇన్ఫ్లుయెన్సర్లు చేపట్టిన ఈ మహాయజ్ఞం విజయవంతమైంది. ఎస్ఎమ్ఎ(స్పినల్ మస్క్యులర్ అట్రోఫీ) డిసీజ్ తో బాధపడు తున్న 11 నెలల పాపకు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ చేస్తేనే బ్రతుకుతుంది. ఆ పసిపాప బోసినవ్వులు చూసేందుకు సోషల్ మీడియా కదిలింది. ఇన్ఫ్లుయెన్సర్లు అనే పదానికి అసలైన అర్థం చెప్తూ ఊరూర చేపట్టిన విరాళాల సేకరణకు ఊహించని రీతిలో రెస్పాన్స్ వచ్చింది. వీరిలో ఒకరైన రుద్రరాజు శివ ఏకంగా తనచేతికి ఉన్న రూ.5 లక్షల విలువైన బంగారపు బ్రేస్ లెట్ ను ఆ పాప కోసం విరాళంగా ఇవ్వడం అందరినీ కదిలించింది. ఇక నెలకు జీతం తెచ్చుకునేవాళ్లం.. మేమే ఇంత హెల్ప్ చేస్తున్నప్పుడు ప్రభుత్వం కూడా రెస్పాండ్ కావాలంటూ.. మంత్రుల్ని ట్యాగ్స్ చేస్తూ నెటిజన్లు పోస్టులు, కామెంట్లు చేశారు.

తాజాగా.. పాప ట్రీట్మెంట్ పై తండ్రి సురేష్ విడుదల చేసిన వీడియోపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. దాతలు ఇచ్చిన విరాళాలు, కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన రూ.50 లక్షలతో తమకు రూ.10 కోట్లు వచ్చాయని, ఇంకా రూ.6 కోట్లు అవసరం ఉంటుందని, అంత భరించే స్తోమత తమకు లేదంటూ సురేష్ వీడియోలో తెలిపారు. తనపాపను బ్రతికించుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సురేష్ వీడియోపై మంత్రి నారా లోకేష్ రియాక్ట్ అయ్యారు.






SMA టైప్-1 అనేది చాలా రేర్ జెనెటిక్ కండిషన్ డిసీజ్ అని, ఇది పిల్లల మజిల్స్ ను క్షీణింపజేసి, ప్రాణం తీస్తుందంటూ ట్వీట్ చేశారు. ఆ పాప జీవితాన్ని మార్చేసే రూ.16 కోట్ల ఇంజెక్షన్ కోసం వేలాదిమంది ప్రజలు రూ.10 కోట్లు విరాళాలు ఇవ్వడం తనను కదిలించిందన్నారు. విరాళాలు ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ సెల్యూట్ చేస్తున్నానని, ఇప్పుడు తనవంతు సహాయం అందించాల్సిన సమయం వచ్చిందన్నారు. పునర్వికకు ప్రాణాపాయం నుంచి విముక్తి కలిగించే చికిత్స కోసం కావాల్సిన మిగిలిన రూ.6 కోట్లను అందించే బాధ్యతను ఇప్పుడు నేను తీసుకుంటున్నాను అంటూ భరోసా ఇచ్చారు. ఈ విషయంలో సమన్వయం చేయవలసిన బాధ్యతలను తన ఆఫీస్ టీమ్ కు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ బిడ్డ అయిన ఈ ధైర్యవంతురాలి చికిత్స కోసం అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ చిన్నారి పూర్తిగా ఆరోగ్యవంతురాలు అయ్యేందుకు అవసరమయ్యే అన్ని చర్యలూ తీసుకోవలసిందిగా ఆదేశాల్లో పేర్కొన్నారు.

# నేడు కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలు

### -12వ వార్షిక కళ్యాణ మహోత్సవ జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన గ్రామ పెద్దలు...

**చెన్నారావుపేట: 26 ఫిబ్రవరి** :వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలంలో ఎంతో ప్రాచుర్యం పొందిన కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టపై నేడు అనగా 27 ఫిబ్రవరి రోజున కళ్యాణ మహోత్సవం జరగనుంది. కోనాపురం గ్రామంలోని గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీ బాల ఉగ్ర నరసింహస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం కళ్యాణ మహోత్సవ జాతర ఉత్సవాలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా 12వ వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా 27 ఫిబ్రవరి శుక్రవారం రాత్రి 8 గంటలకు ఈ కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ అర్చకులు కసివొజ్జల శివకృష్ణచార్యులు వెల్లడించారు. గురువారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు, గ్రామ యువకుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ జాతర ఉత్సవాల్లో భాగంగా 27 ఫిబ్రవరి శుక్రవారం రోజు రాత్రి 8 గంటలకు స్వామివారి కళ్యాణం, 3 మార్చి మంగళవారం రోజున జాతర (ప్రభ బండ్లు), 7 మార్చి శనివారం రోజున స్వామి వారి రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. స్వయంభుగా






వెలిసిన శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి, పాదాలు, పకృతి సాహసిద్ధంగా ఏర్పడిన కోనేరు మరెన్నో ప్రత్యేకలు కలిగిన ఈ దేవాలయాన్ని, జరగబోయే కళ్యాణ మహోత్సవాన్ని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం పొందాలని ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు కోరారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య సస్పెండ్

### -పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే వేటు తప్పదు: బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న...

**చెన్నారావుపేట: 26 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్యతో పాటు పలువురు సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ కమిటి ఆధ్వర్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. చెన్నారావుపేట పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే కారణంతో వారిని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న గురువారం ప్రకటించారు. సస్పెన్షన్‌కు గురైన వారిలో బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య, కార్యకర్త జున్నుతుల మహేందర్ రెడ్డి ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న మాట్లాడుతూ:అధికార పార్టీలు చూపే ప్రలోభాలకు లొంగి, రాజకీయ భవిష్యత్తుని ఇచ్చిన పార్టీని వీడటం శోచనీయమన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీకి వెన్నుపోటు పొడిచే వారికి బిఆర్ఎస్ లో చోటు ఉండదని ఆయన



స్పష్టం చేశారు. ఇలా పార్టీలు మారుతుంటే ఏ పార్టీలోని రాజకీయ భవిష్యత్తు ఉండదని వారు గుర్తించాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమని, పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, క్రమశిక్షణ తప్పితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, మాజీ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నాయిచింత లో సీసీ కెమెరాలు ప్రారంభం

**గుర్రంపోడు: ఫిబ్రవరి26,** :గుర్రంపోడు మండలం జిన్నాయిచింత గ్రామంలో గ్రామస్థుల చొరవతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన గుర్రంపోడు ఎస్సై వెంకన్న, ఎంపీడీవో మహేష్, మరియు మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్, గ్రామాల్లో నేరాల నియంత్రణకు మరియు శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు "మూడవ కన్ను"లా పనిచేస్తాయని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా, గ్రామస్థులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కొనియాడారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట పడుతుందని, దొంగతనాల నివారణలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి ఐక్యమత్యం ఎంతో అవసరమని, ప్రతి గ్రామం కూడా జిన్నాయిచింతను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గోపాల్ రెడ్డి, పంచాయితీ సెక్రటరీ స్వీటీ, సర్పంచ్ వడ్లమల్ల పుష్పలత యాదయ్య, ఉప సర్పంచ్ కట్టబోయిన వెంకటయ్య, మరియు వార్డు మెంబర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని ప్రాజెక్టును విజయవంతం చేసిన గ్రామస్థులను అభినందించారు



